తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
గురువారం
2 ఏప్రిల్ 2026
పేజీలు - 8
Follow :



# అంతర్రాష్ట్ర చైన్ స్నాచింగ్ ముఠా అరెస్ట్

- వివరాలు వెల్లడించిన సిపి సన్ ప్రీత్ సింగ్

**వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 01 (జనం సాక్షి) :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఒంటరి మహిళలను లక్ష్యంగా చేసుకొని చైన్ స్నాచింగ్ చోరీలకు పాల్పడుతున్న తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఇద్దరి నిందితులను వరంగల్ సిసిఎస్, హన్మకొండ పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు.

వార్త మెయిన్ 7లో

# గ్యాస్ ఏజెన్సీపై సివిల్ సప్లై అధికారుల ఉదాసీనత!

- హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ అక్రమ వసూళ్లకు బరితెగింపు...
- ఏజెన్సీ పై సివిల్ సప్లై అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటి...?
- ఇప్పటికైనా గ్యాస్ డీలర్ల అక్రమ వసూళ్లకు సివిల్ సప్లై అధికారులు కళ్ళెం వేసేనా?

వార్త మెయిన్ 7లో



## అధనంగా వసూళ్లు!

- ఒక్కో సిలిండర్ పై రూ.30 నుండి రూ.50 వరకు వసూళ్లు
- నియమాలకు విరుద్ధంగా అక్రమ వసూళ్లకు తెరలేపిన గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు...
- చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న సివిల్ సప్లై అధికారులు....

మంగపేట, మార్చి 22(జనంసాక్షి) : మంగపేట మండల కేంద్రంలోని ఓ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు గత కొన్ని సంవత్సరాలుగా తమ ఇష్టానుసారంగా సిలిండర్ బిల్లు ల ధరల కంటే ఎక్కువ మొత్తంలో ప్రజల వద్ద నుండి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారంటూ మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. గత కొద్ది రోజులుగా గ్యాస్ నిలువలు లేకపోవడంతో చేసేది ఏమీ లేక ఏజెన్సీ నిర్వాహకులు అడిగినంత ప్రజలు మూట చెపుతున్నారు. కొందరు ప్రజలు ప్రశ్నిస్తే వారిని సైతం టార్గెట్గా చేసుకొని సరైన సమయాల్లో సిలిండర్లను అందజేయకుండా కాలయాపన చేస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. సిలిండర్లపై అధికంగా ఎందుకు వసూలు చేస్తున్నారని వినియోగదారులు నేరుగా డెలివరీ బాయ్స్ ను ప్రశ్నించగా యాజమాన్యం సూచనల మేరకే తీసుకుంటున్నామని వారు తెలపడం గమనార్హం.

వార్త మెయిన్ 7లో

జనంసాక్షి 23 Mar 2026 - Page 1 https://epaper.janamsakshi.org/clip/468146

# విద్యారంగ అభివృద్ధి, మహిళల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**బెల్లంపల్లి, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :** ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధి, మహిళల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం బెల్లంపల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాల అభివృద్ధి పనులు, తరగతి గదులు, మూత్రశాలలు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్య బోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. తరగతి గదిలో విద్యార్థులను పాఠ్యాంశాలకు సంబంధించిన ప్రశ్నలు అడిగి వారి అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ తో కలిసి రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించారు. రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రక్రియ వేగవంతం చేసేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. వివిధ ధ్రువపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. కార్యాలయ హాజరు పట్టిక పరిశీలించి సమయపాలన పాటించని 11 మందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలు, ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందుల నిల్వలు అందుబాటులో ఉంచుకోవాలని, పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. అనంతరం మండలంలోని బట్వాన్పల్లి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని సందర్శించి వైద్యాధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 15 రోజుల కార్యచరణలో భాగంగా వైద్య శిబిరం నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. శిబిరానికి వచ్చే ప్రజలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను ఉచితంగా అందించాలన్నారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# పనిమనిషే దొంగ

- డబ్బుపై వ్యామోహంతో కూతురితో కలిసి దొంగతనం
- పది తులాల బంగారం, పది తులాల వెండి ఆభరణాల చోరీ
- కేసును ఛేదించిన పోలీసులు
- జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి) :** ఓ ఇంట్లో పనికి కుదిరిన పని పనిషే ఆ ఇంట్లో దొంగతనంకు పాల్పడ్డ సంఘటన జిల్లాలోని ఇచ్చోడ మండలంలో చోటు చేసుకుంది. ఈ కేసు వివరాలను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ లో విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ఇచ్చోడ టీచర్స్ కాలనీలో నివసిస్తున్న ఉపాధ్యాయుడు పవర్ ప్రేమ్ సింగ్ ఇంట్లో జరిగిన దొంగతనం కేసును చేదించినట్లు తెలిపారు. బాధితుడు గత నెల 16న శుభకార్యానికి వెళ్లి తిరిగి వచ్చిన ఆయన బంగారం, వెండిని ఇంట్లోనే భద్రపరిచారు. ఈ పరిస్థితిని గమనించిన పనిమనిషి లక్ష్మి, తన కూతురితో కలిసి ముందుగానే కుట్ర పన్ని, ఇంటి వెనుక గది తలుపును గడియ పెట్టకుండా ఉంచింది. ఇంటి యజమానులు లేని సమయాన్ని అదునుగా చేసుకుని 18వ తేదీన పది తులాల బంగారం, పది తులాల వెండిని మిగతా 8లో..

## లేబర్ కోడ్లు, విద్యుత్ సవరణ బిల్లు-2022 రద్దు చేయాలి

### ఏఐటీయూసీ డిమాండ్



**రెబ్బెన, ఏప్రిల్ 01(జనంసాక్షి):**కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు మరియు విద్యుత్ సవరణ బిల్లు-2022ను వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి భోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండల కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నాలుగు లేబర్ కోడ్లు మరియు విద్యుత్ సవరణ బిల్లు-2022 ప్రతులను దహనం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా భోగే ఉపేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్లు కార్మికుల హక్కులను హరించేలా ఉన్నాయని, విద్యుత్ సవరణ బిల్లు ప్రజలకు భారంగా మారుతుందని విమర్శించారు. గతంలో అమలులో ఉన్న 44 కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు.

ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు రాచకొండ రమేష్, రత్నం దేవాజీ, నాయకులు ప్రవీణ్, దుర్గాజీ, నర్సయ్య, లక్ష్మి, శోభ తదితరులు పాల్గొన్నారు.

## మహంకాళి జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు



**రెబ్బెన, ఏప్రిల్ 01(జనంసాక్షి)**రెబ్బెన మండలం ఇందిరానగర్ గ్రామంలో ఏప్రిల్ 2, 3 తేదీలలో నిర్వహించనున్న మహంకాళి జాతర సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లను రెబ్బెన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సంజయ్, సబ్ ఇన్‌స్పెక్టర్ వెంకట కృష్ణ బుధవారం పరిశీలించారు. జాతర రోజుల్లో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని పోలీసు సిబ్బందికి సూచించారు.దేవాలయ పరిసర ప్రాంతాలు, ప్రధాన రహదారులు, భక్తుల రాకపోకల మార్గాలను పరిశీలించిన అధికారులు ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే జాతర సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.భక్తులు సౌకర్యవంతంగా అమ్మవారిని దర్శించుకునేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. జాతరను శాంతియుతంగా నిర్వహించేందుకు భక్తులు పోలీసులకు సహకరించాలని వారు కోరారు.

## నేడు ప్రజా పాలన గ్రామసభలు



**నడికూడ, ఏప్రిల్ 1 (జనం సాక్షి):**నడికూడ మండలంలోని అన్ని గ్రామాలలో నేడు గురువారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా గ్రామసభలు నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. గ్రామ సభలలో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించి అవగాహన కల్పిస్తారని తెలిపారు. గ్రామ సమస్యల పరిష్కారం కొరకు ప్రజా ప్రతినిధులు, యువకులు, మహిళా సంఘాలు, గ్రామ ప్రజలు అందరూ భాగస్వామ్యం కావాలని కోరారు.

## మానవత్వం చాటుకున్న జనగామ పోలీస్



**జనగామ ప్రతినిధి, ఏప్రిల్ 01(జనంసాక్షి):** జనగామ పోలీస్ స్టేషన్లో ప్రైవేట్ డ్రైవర్గా పనిచేస్తున్న అనిల్ అనే వ్యక్తి గత కొన్ని రోజుల క్రితం మరణించగా, అతనికి ఒక భార్య, ఇద్దరు పిల్లలు ఉండగా, అతని కుటుంబ సభ్యులకు జనగామ పోలీస్ సిబ్బంది అందరు కలిసి వారి కుటుంబ సభ్యులకు 80,000 రూపాయల చెక్కును జనగామ టౌన్ సి.ఐ పి .సత్యనారాయణ రెడ్డి ఇచ్చారు.

# నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్



**బచ్చన్నపేట ఏప్రిల్ 1( జనం సాక్షి):** ప్రభుత్వం అమలు పరుస్తున్న నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజయేందర్ అన్నారు. సిఐటియు బచ్చన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లా కిందికి తీసుకొచ్చి దేశవ్యాప్తంగా ఏప్రిల్ ఒకటో తేదీ నుండి లేబర్ కోర్లను అమల్లోకి తీసుకురావడానికి నిరసిస్తూ దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాల పిలుపులు భాగంగా నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. కార్మికుల హక్కులను కాలరాసేందుకు మరియు 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచుతూ కార్మికుల జీవన ప్రమాణాలను దెబ్బతీసే విధంగా అట్లాగే వేతనాలు సమ్మె హక్కులను కాల రాసేందుకు ప్రయత్నిస్తున్నారని బిజెపి ప్రభుత్వం మరోపక్క కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తూ వారికి లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తపరిచారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ప్రతి కార్మికుడికి 26 వేల వేతనం ఇవ్వాలన్న తీర్పును అమలు చేయకుండా కనీస వేతనాలను దెబ్బతీసే విధంగా లేబర్ కోడ్ లో పొందుపరిచారని వీటిని దేశంలో ఉన్న కార్మిక లోకమంతా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని ఈ లేబర్ కోడ్లను వెంటనే నిలిపివే యాలని కేరళ తమిళనాడు శాసనసభలు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా తీర్మానాలు చేశారని రేవంత్ రెడ్డి ప్రభుత్వం వాటిని ఈ రాష్ట్రంలో అమలు చేయకుండా శాసనసభలో తీర్మానం చేయాలని లేబర్ కోడ్ల రద్దయే వరకు కార్మికులంతా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి అన్నబోయిన రాజు అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి బైరగోని అంజమ్.హమాలి యూనియన్ మండల కార్యదర్శి పెంటయ్య. జ్యోతి,రేణుక, సంతోష,శ్యామల, రజిని. విజయలక్ష్మి,నర్సింహులు, బలరాములు, తదితరులు పాల్గొన్నారు

# రంగసాయిపేటలో వైభవంగా రథోత్సవం

### స్వామివారికి మహిళల మంగళహారతులు

### భజనలు నృత్యాలతో వెల్లి విరిసిన భక్తి భావం



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 01 (జనం సాక్షి**వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 42 వ డివిజన్ బంగసాయిపేటలో శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారినీ బుధవారం పెద్ద రథంపై పురవీధుల గుండా ఊరేగించారు. ఈ సందర్భంగా మహిళలు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారికి మంగళహారతులు పట్టారు. స్వామివారి రథాన్ని లాగేందుకు పిల్లలు పెద్దలు మహిళలు అందరూ పోటీపడ్డారు. జైశ్రీరామ్ అంటూ తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. దేవుని పాటలు పాడుతూ భజనలు చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆలయ ఫౌండర్ ట్రస్ట్ పులిగిల్ల వెంకటరామ నరసింహ శాస్త్రి మాట్లాడుతూ శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా ఏడు రోజులపాటు ఆలయంలో వివిధ రకాల పూజలతో పాటు స్వామివారికి వివిధ రకాల సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. ఎంతో ప్రసిద్ధిగాంచినటువంటి రంగసాయిపేట శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం దినదినం అభివృద్ధి అవుతూ భక్తుల కోరికలను ఆ సీతారామచంద్ర స్వామి తీరుస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా స్వామివారి తీర్థప్రసాదాలను భక్తులకు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గుండు చందనా పూర్ణచందర్, రామకృష్ణ శాస్త్రి, ఆలయ ధర్మకర్తల మండలి బాధ్యులు అవునూరి కుమారస్వామి, బొల్లెపల్లి సరిత, విలాసాగరం శ్రీనివాస్, వద్దిరాజు శ్రీనివాస్, సోమ అనిల్ తో పాటు బొలుగొడ్డు అనిల్, పాలకుర్తి సుమన్, శిరీష్, సుదర్శన్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## అవగాహన సదస్సు

## మండల అభివృద్ధి అధికారి ప్రకాశ్ రెడ్డి

**మహా ముత్తారం ఏప్రిల్ 01 (జనం సాక్షి)**రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారంవగాహన సదస్సు నిర్వహించారు. బుధవారం మహా ముత్తారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ 02/04/26 రోజున జరుపుటకు గాను మండల స్థాయి అధికారులు మరియు సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్లు అందరికీ అవగాహన సదస్సు ఇన్చార్జి మండల అభివృద్ధి అధికారి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ అందరూ రేపు గురువారం అన్ని గ్రామాల్లో గ్రామసభ నిర్వహించి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సర్పంచులు,పాల్గొన్నారు.



## నేడు కుబీర్‌లో 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' గ్రామ సభ



**కుబీర్,ఏప్రిల్01,(జనం సాక్షి):** మండల కేంద్రమైన కుబీర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో నేడు (గురువారం) ఉదయం 10:00 గంటలకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభను నిర్వహించనున్నారు. ఈ సభలో గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారం, భవిష్యత్తు ప్రణాళికలపై చర్చించనున్నారు. ఈ గ్రామ సభకు మండల కేంద్రంలోని ప్రతినిధులు, గ్రామ ప్రజలందరూ హాజరై విజయవంతం చేయాలని కుబీర్ సర్పంచ్ కందూరు సాయినాథ్ కోరారు. ప్రభుత్వ పథకాల అమలు, గ్రామ ప్రగతిపై ప్రజల అభిప్రాయాలను స్వీకరించనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.

# నూతన గృహ ప్రవేశాన్ని ప్రారంభించిన పాల్గొన్న సింగపురం ఇమ్మానియేల్



**స్టేషన్ ఘన్పూర్, ఏప్రిల్ 01 ( జనం సాక్షి )** స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం చిల్పూర్ మండలం రాజవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు జక్కుల రాజయ్య – లక్ష్మి దంపతుల కుమారుడు జక్కుల రాజశేఖర్ సుష్మ నూతన గృహప్రవేశానికి స్టేషన్ ఘనపూర్ నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సింగపురం ఇందిరా తనయుడు యువ నాయకులు లిసింగపురం ఇమ్మానియేల్ రాజ్ విచ్చేసి నూతన గృహంలో అడుగుపెట్టిన రాజశేఖర్ సుష్మ దంపతులకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియ జేస్తూ, ఈ సందర్భంగా సింగపురం ఇమ్మానియేల్ వారిని అభినందించారు. ఆ భగవంతుని కృపతో తన గృహం వారికి సకల సుఖశాంతులను, ఆయురా రోగ్యాలనుప్రసాదించాలని మనస్పూర్తిగా వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి మౌనిక గారు, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు సింగపురం నాగయ్య గారు,నియోజకవర్గ సీనియర్ నాయకురాలు నారగోని పద్మ గారు, జిల్లా బిసి సెల్ నాయకులు తాటికొండ సంపత్ కుమార్ గారు, కలకొల్లు బాలరాజు,చిల్పురు మండల ఇంచార్జ్ తీగాల మహేందర్ , చిల్పురు దేవస్థానం మాజీ డైరెక్టర్ ఉప్పర గణేష్ గమండల యూత్ వైస్ ప్రెసిడెంట్ చాగంటి మణీ, నాయకు లు బట్టమేకల శివరాజ్ ,కర్రెల్లి రాజ్ కుమార్ వెంకటేశ్వరపల్లి ఉప సర్పంచ్ రజినీకర్ రెడ్డి పులి రాజ్ కుమార్ ,వెంకటేశ్వరపల్లి ఉపాధ్యక్షులు తోకల రాజిరెడ్డి ,జాఫర్ఘడ్ సీనియర్ నాయకులు డేవిడ్ బాబు ,నారగోని సరిత తదితరులు పాల్గొ న్నారు.

# ముదిరాజ్‌లు ప్రతి శుక్రవారం పెద్దమ్మ గుడిలో పూజలు చేయాలి

**చెన్నారావుపేట, ఏప్రిల్ 1 ( జనం సాక్షి ):** మండలంలోని కోనాపురం గ్రామంలో ముదిరాజ్ కుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోనాపురం ముదిరాజ్ సంఘం పెద్దమనుషులు మెపా వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కీసరి సాంబరాజు ముదిరాజ్, మండల కుమారస్వామి ముదిరాజ్, సొసైటీ అధ్యక్షులు బోనాల యాకయ్య ముదిరాజ్ ల ఆహ్వానం మేరకు మెపా ( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై పెద్దమ్మ తల్లి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ముదిరాజ్ ల కుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట చేసిన కొనాపురం ముదిరాజ్ లు పలు గ్రామాలకు ఆదర్శమని, రాష్ట్రవ్యాప్తంగా ముదిరాజులు వారి పెద్దమ్మ గుడిలో ప్రతి శుక్రవారం పూజా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఇలా చేయడంతో ముదిరాజులలో ఐక్యత మానసిక ప్రశాంతత లభిస్తుందని జాతి ఐక్యత కోసం ఇది దోహద పడుతుందన్నారు. ముదిరాజ్ లు విద్యా, ఉద్యోగాల్లో రాణించడానికి పెద్దమ్మతల్లి ఆశీస్సులు తీసుకోవాలని అన్నారు. అనంతరం ఇటీవల ఎన్నికల్లో గెలుపొందిన ముదిరాజ్ ప్రజాప్రతినిదులను సన్మానించి, కులపెద్దలతో కలిసి ప్రత్యేక



పూజలలో పాల్గొని పెద్దమ్మతల్లి ఆశీర్వాదం తీసుకున్నారు. చివరగా మెపా రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోనాపురం గ్రామ ముదిరాజ్ కుల పెద్ద మనిషి కీసరి సాంబరాజు ముదిరాజ్, మండల కుమారస్వామి ముదిరాజ్ , సొసైటీ అధ్యక్షుడు బోనాల యాకయ్య తో పాటు ముదిరాజ్ కుల సభ్యులు కీసరి రాజు, అన్నేబోయిన సారంగం సారంగం, మండల నాగార్జున, మండల నరసింహ రాములు, మండల హరీష్, జంగిలి రవికుమార్, బోనాల భద్రయ్య, కీసరి సదయ్య, అన్నేబోయిన స్వామి, బోనాల రాకేష్, పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు నిరుపేదలకు వరం

## కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు, చెన్నారావుపేట మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి



**చెన్నారావుపేట, ఏప్రిల్ 1 ( జనం సాక్షి):** సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు నిరుపేదలకు వరమని కాంగ్రెస్ నర్సంపేట నియోజకవర్గ నాయకులు, చెన్నారావుపేట మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి అన్నారు. నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని జల్లి గ్రామంలో కాసాని రమేష్, ముత్యాల కాంతమ్మ( కాంతమ్మ కు 2చెక్కులు)లు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరయ్యాయి. ఆ చెక్కులను బుధవారం బాధితులకు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ఆపద కాలంలో ముఖ్యమంత్రి సహాయ నిధి అభాగ్యులకు భరోసా కల్పిస్తుందని అన్నారు. లబ్దిదారులకు భరోసా, అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొంది, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారికీ ప్రజా ప్రభుత్వం ఎప్పటికి అండగా ఉంటుందని అన్నారు. ఇది సామాన్యుల ప్రభుత్వమని, పైసా ఖర్చు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని కార్పొరేట్ వైద్యం సామాన్యులకు భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిధులను విడుదల చేస్తోందని ప్రతీ పేదవాడి ముఖంలో చిరునవ్వు చూడటమే మా లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు బాధావత్ బాలు నాయక్, మహమ్మద్ హుస్సేన్, కస్తూరి వెంకటేశ్వర్లు, బిట్ల శ్రీనివాస్, పింగళి రజినీకర్ రెడ్డి, జక్క రవి, మెండె విజేందర్, తండ రమేష్, జరుపుల ప్రవీణ్, మెండె భద్రయ్య, రాధారావు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్లు రద్దు చేయాలని నిరసన

**బెల్లంపల్లి, ఏప్రిల్ 1, (జనంసాక్షి)**కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరుతూ బుధవారం ఐఎఫ్టీయూ ఆధ్వర్యంలో సింగరేణి సివిక్ కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి రక్త తర్పణ చేసి జైలు జీవితాలు అనుభవించి తెచ్చుకున్న 29 కార్మిక చట్టాలను కార్పొరే ట్లకు అనుకూలంగా మార్చి నాలుగు లేబర్ కోడ్లుగా కుదించి దేశంలోని కార్మిక వర్గాన్ని కార్పొరేట్ కాళ్ల కింద బానిసలుగా మార్చే కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తూ కార్మిక వర్గం హక్కులను హరించడానికి పూనుకున్నదన్నారు. ఏప్రిల్ ఒకటి నుండి లేబల్ కోడ్ల అమలుకు ఆదేశాలిచ్చి కార్పొరేట్లకు తన స్వామి భక్తిని చాటుకున్నదన్నారు. ఈ కార్యక్రమంలో పిడీఎస్యూ జిల్లా అధ్యక్షులు రెడ్డి చరణ్, ఐఎఫ్టీయూ రీజియన్ నాయకులు ఎం శ్రీనివాస్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

## నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**చెన్నారావుపేట, ఏప్రిల్ 1 ( జనం సాక్షి):** పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో కోనాపురం గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని కోనాపురం గ్రామంలో ముదిరాజ్ కులస్తులు బుధవారం పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన, పెద్దమ్మ తల్లి బోనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని పెద్దమ్మ తల్లి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీర్వాదాలు గ్రామ ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని పాడి పంటలతో సుఖసంతోషాలతో నిండు నూరేళ్ళు సంతోషంగా జీవించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్, గ్రామ సర్పంచ్ మైదం రాకేష్, మండల నాయకులు, గ్రామ నాయకులు, ముదిరాజ్ కులస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సినిమా రంగంలో సమాజానికి ఉపయోగపడే కంటెంట్ ను ఎంచుకోవాలి

## డీఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్



**గూడూరు,ఏప్రిల్01(జనంసాక్షి):**సినిమా ఇండస్ట్రీకి జాటోత్ సుమన్ ఎంపిక కావడం ఎంతో అభినందనీయమనిడిఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వివేక్ అన్నారు. బుధవారం గూడూరు మండలంలోని పొనుగోడు శివారు చిర్రకుంట తండాలోని హనుమాన్ టెంపుల్ లో షార్ట్ ఫిలిం నిర్మాణ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా డాక్టర్ వివేక్ హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా వివేక్ మాట్లాడుతూ గూడూరు మండలానికి చెందిన యువ ప్రతిభావంతుడు జాటోత్ సుమన్ సినిమా రంగంలోకి అడుగుపెట్టడం గర్వకారనామణి,ఫిలిం ఇండస్ట్రీకి ఎంపిక కావడమే కాకుండా,తన సొంతంగా షార్ట్ ఫిలిం నిర్మాణం ప్రారంభించడం అతని కృషి, పట్టుదలకు నిదర్శనమ న్నారు. యువత తమ ప్రతిభను సృజనాత్మక రంగాల్లో చూపిస్తూ సమాజానికి ఉపయోగపడే కంటెంట్ ను రూపొందించాలని సూచించారు. జాటోత్ సుమన్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు భూక్యా శ్రీకాంత్,బాణోత్ దేవేందర్,శివ వర్మ,ఎర్ర దిలీప్,రెండ్ల సంతోష్,సురభి, రవి,నవీన్,మోహన్,అనిల్,వాసు,రాజేందర్,రమేష్,యువత పాల్గొన్నారు.

# పాడి కౌశిక్ రెడ్డి క్షమాపణ చెప్పాలి పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎడ్ల వెంకటయ్య

**స్టేషన్ ఘన్పూర్, ఏప్రిల్ 01 ( జనం సాక్షి)**స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ కౌశిక్ రెడ్డినీ గతం మర్చిపోయి మాట్లాడకు,పాడి



కౌశిక్ రెడ్డి నాకు ఓటు వేసి గెలిపించకపోతే నేను నా భార్య పిల్లలను చనిపోతామని బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడి గెలిచిన నీవు,30 మార్చి 2026పాడి కౌశిక్ రెడ్డి దగ్గర పెట్టుకొని మాట్లాడితే బాగుంటుందని అన్నారు. సీనియర్ నాయకుడైన కడియం శ్రీహరి పై అనుచిత వ్యాఖ్యలు తగదని,. నాలుగు సార్లు మంత్రి పదవులు చేసి మచ్చలేని నాయకుడిగా కడియం శ్రీహరికి పేరు ఉందని,అసెంబ్లీ సాక్షిగా గన్నుతో కాల్ చేస్తానని బెదిరిం పులకు పాల్పడుతున్న కౌశిక్ రెడ్డి,అసెంబ్లీ సాక్షిగా క్షమాపణ చెప్పాలని నీ దిష్టిబొమ్మలు తగలబెట్ట డంతో ఆగదని,ధర్నాలు రాస్తారోకోలు కూడా చేస్తామని హెచ్చరించిన ఎడ్ల వెంకటయ్య. రెడ్డి అనే అహంకారంతో విర్రవీగకు కొత్తగా అసెంబ్లీ లోకి అడుగుపెట్టిన నీవు సభ్యతగా ఉండాలి నేర్చుకోవాలని,అసెంబ్లీ సమావేశాలు సజావుగా సాగకుండా,అడ్డుపడుతూ వ్యక్తిగత దూషణ లకు దిగుతున్న బిఆర్ఎస్ నాయకులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు

### నెలవారి నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ నీతిక పంత్



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 01( జనంసాక్షి):**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం జిల్లా ఎస్పీ నీతిక పంత్, జిల్లా పోలీస్ అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీసు అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నేరస్తులకు శిక్ష పడేవిధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేయరాదని, పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది నిరంతరం గస్తీ కాస్తు ప్రజలకు అందుబాటులో ఉండాలని, డయల్ 100 కాల్స్ కి త్వరితగతిన స్పందించాలని అన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేయాలని సూచించారు. అనంతరం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకుని, వారి పురోగతికి కృషి చేయాలన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు, మట్కా, జూదం, బెట్టింగ్ లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీస్ శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకొని సొత్తును రికవరీ చేసి బాధితులకు త్వరితగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి నా బాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు.

## మైనారిటీ బాలికల పాఠశాలలో షీ టీం అవగాహన కార్యక్రమం



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 01(జనంసాక్షి):**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్ ఆదేశాల మేరకు, ఆసిఫాబాద్ షీ టీమ్, ఆసిఫాబాద్ పట్టణం లోని మైనారిటీ గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ బాబాపూర్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో షీ టీం సభ్యులు విద్యార్థులకు పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రేరణాత్మక తరగతులు నిర్వహించి, ప్రాధాన్యతను వివరించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి వివరించారు.అలాగే సోషల్ మీడియా లో వ్యక్తిగత ఫోటోలు పోస్ట్ చేయవద్దని, ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్ వంటి మాధ్యమాల దుష్ప్రభావాలను వివరించారు. సోషల్ మీడియా కారణంగా కలిగే మానసిక ఒత్తిడి, వల్ల చదువు సన్నగిల్లుతుందని అన్నారు. ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే ఆసిఫాబాద్ షీ టీం ఫోన్ నంబర్ 8712670564 కు సమాచారం అందించాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్సై బిక్కులాల్, సిబ్బంది స్వప్న, రజని, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా సీఐటీయూ నిరసనలు

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 01(జనంసాక్షి):**కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా సీఐటీయూ ఆధ్వర్యంలో సింగరేణి మందమర్రి ఏరియాలో బుధవారం కార్మికులు నిరసనలు చేపట్టారు. గనుల వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి, నల్ల జెండాలు, ప్లకార్డులతో ఆందోళన వ్యక్తం చేశారు.కేకే-5 గనిపై బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్. వెంకటస్వామి మాట్లాడుతూ లేబర్ కోడ్‌ల అమలుతోకార్మికులు, సంఘాల చట్టపరమైన హక్కులు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కోడ్‌లను అన్ని కార్మిక సంఘాలు కలిసికట్టుగా వ్యతిరేకించాలని, అవసరమైతే నిరవధిక సమ్మెకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం లేబర్ కోడ్‌ల అమలుపై స్పష్టత ఇవ్వకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఒకవైపు వ్యతిరేకత వ్యక్తం చేస్తూనే, మరోవైపు చర్యలు తీసుకోకపోవడం ద్వంద్వ వైఖరి అని విమర్శించారు. ఐఎన్టీయూసీ నాయకులు తమ ప్రభుత్వం ద్వారా అసెంబ్లీలో తీర్మానం చేయించి కోడ్‌ల అమలును అడ్డుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గని పిట్ సెక్రటరీ ఆదర్శ్, మైనింగ్ ఇంచార్జ్ బండారి తిరుపతి, దొండ నవీన్, రాజు, అలవాల సంజీవ్, అల్లి రాజేందర్, బుద్ధ సురేష్, ధనిశెట్టి సురేష్, భేతి భారత్, రేగుల శ్రీనివాస్, జడల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ ఇసుక రవాణాపై జిల్లా యంత్రాంగం కఠిన చర్యలు

### అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ఏడు ట్రాక్టర్లు సీజ్

#### కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత

**కొమరం భీమ్ ఆసిఫాబాద్జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 01(జనంసాక్షి):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో అక్రమ ఇసుక రవాణాపై జిల్లా యంత్రాంగం కఠినంగా వ్యవహరిస్తోంది. కాగజ్‌నగర్ పెద్ద వాగు ప్రాంతం నుండి రెబ్బెన మండలంలోని రాంపూర్ గ్రామానికి ఎలాంటి అనుమతి పత్రాలు, ట్రాక్టర్ డాక్యుమెంట్లు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను అధికారులు సీజ్ చేశారు. బుధవారం భూగర్భ జలాలు అడుగంటి పోతున్న నేపథ్యంలో ఆక్రమ ఇసుక రవాణాపై జిల్లా కలెక్టర్ హరిత ఆదేశాల మేరకు ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు. వెంటనే స్పందించిన అధికారులు మూడు ట్రాక్టర్లను పట్టుకుని సీజ్ చేశారు. అనంతరం ఆసిఫాబాద్ మండల పరిధిలో పెద్ద వాగు సమీపంలో తనిఖీలు నిర్వహించిన ఆసిఫాబాద్ ఎస్సై జాడే శ్యామ్ రావు, కమలాకర్ నేతృత్వంలోని పోలీసు బృందం నాలుగు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకుని సీజ్ చేసింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అక్రమ రవాణాపై కఠిన చర్యలతో పాటు ఇసుక



తరలించే వారిపై చట్టపరమై. న చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ కె. హరిత హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి సహజ వనరులను దోపిడీ చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ప్రత్యేక నిఘా ప్రజల సహకారం అవసరం అని, జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా కొనసాగుతున్నదని కలెక్టర్ తెలిపారు. ప్రజలు కూడా ఇటువంటి అక్రమ కార్యకలాపాలను గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా నిరసన




**తాండూర్, ఏప్రిల్ 01( జనం సాక్షి)** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 4 లేబర్ కోడ్స్ ల అమలుకు వ్యతిరేకంగా ఏప్రిల్ 1 న దేశవ్యాప్త బ్లాక్ డే ను నిరాశనలకు దేశవ్యాప్తంగా అన్ని యూనియన్లు పిలుపునివ్వడం జరిగింది. దీనిలో భాగంగానే తాండూరు ఐబి మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యం లో నల్ల రిబ్బన్లు ధరించి ప్లే కార్డులు పట్టుకొని బ్లాక్ డే నిర్వహిస్తూ నిరాశన తెలపడం జరిగింది ఈ సందర్భంగా దాగం రాజారాం సీఐటీయూ మంచిరాల్ జిల్లా సహాయ కార్యదర్శి మాట్లాడుతూ కేంద్ర బిజెపి మోడీ ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్స్ లను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం 20 25, వి. బి . జి, రామ్ జి చట్టం, విత్తన నల్ల చట్టాలను సవరణ బిల్లు, ఎల్ .ఐ .సి లో100% విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకార నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని, కార్మిక, ప్రజా, రైతు, వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కేంద్ర, రాష్ట్ర, కార్మిక సంఘాలు పిలుపుమేరకు బుధవారం రోజున బ్లాక్ డే నిర్వహించడం జరిగింది,కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక సంఘాలు కార్మిక చట్టాలు లేని దేశంగా మార్చాలని కార్మికుల్ని కట్టు బానిసలుగా చేసి పెట్టుబడిదారులు. పారిశ్రామికవేత్తలు. కార్పొరేట్లకు బంగారు పళ్లెంలో పెట్టి బహుమానం ఇచ్చేందుకు సిద్ధమైంది. అందులో భాగంగానే విరోచితంగా పోరాడి ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసింది. వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ లను 6 సంవత్సరాల క్రితం(2019-2020 సంవత్సరాలలో) తెచ్చింది. వీటికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడిన ఫలితంగా ఇంతకాలం వాటిని అమలు చేయకుండా ఆపగలిగాము కానీ నేడు మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్స్ అమలుతో కార్పొరేట్ సంస్థల సులభతర వ్యాపారానికి ద్వారాలు తెరిచింది. కార్పొరేట్ల ప్రయోజనాలు. వారి లాభాలు పెంచేందుకే 20 25 నవంబర్ 21 న లేబర్ కోర్సు అమలుకు నోటిఫికేషన్ జారీ చేసింది ఈ నోటిఫికేషన్ వెనుకకి తీసుకునేంతవరకు మరింత ఉధృతంగా పోరాడుదాం కార్మికుల హక్కులను సాధించుకుందాం,ఈ బ్లాక్ డే కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కార్మికులు లీలారాణి, సత్యవతి, విజయలక్ష్మి, విజయలక్ష్మి, విజయలక్ష్మి, సుజాత, లీలారాణి, మగ్దూం మరియు కార్మికులు పాల్గొన్నారు

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఎస్.ఐ పోచంపల్లి సతీష్




చిట్యాల, ఏప్రిల్ 01( జనం సాక్షి): సాంకేతికత పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరగాళ్లు కొత్త పంథాల్లో ప్రజలను మోసం చేస్తున్నారని, వీటి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని చిట్యాల సబ్ ఇన్స్‌పెక్టర్ పోచంపల్లి సతీష్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ కేంద్రం గ్రౌండ్ లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ పార్శిల్‌లో డ్రగ్స్ ఉన్నాయి" లేదా "మీరు క్రైమ్ చేశారు" అని భయపెట్టి, వీడియో కాల్ ద్వారా మిమ్మల్ని గంటల తరబడి బంధించి (ఙఅస్త్రఝ్ఖ్రశ్రీ చాతీతీవర్), భయపెట్టి డబ్బులు వసూలు చేస్తారని తెలిపారు.తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తాయని టెలిగ్రామ్ లేదా వాట్సాప్ గ్రూపుల ద్వారా నకిలీ వెబ్‌సైట్లలో లాభాలు కనిపిస్తున్నట్టు నమ్మించి, భారీగా డబ్బులు కట్టించుకుని మోసం చేస్తారు. అన్నారు.రిమోట్ యాక్సెస్ ఫ్రాడ్ యాప్స్ (AnyDesk, TeamViewer )వంటి యాప్‌లను ఇన్‌స్టాల్ చేయమని కోరితే ఎప్పుడూ చేయకండి. వీటి ద్వారా మీ ఫోన్ నియంత్రణను వారు తీసుకుని, మీ బ్యాంక్ ఖాతాలను ఖాళీ చేస్తారు. అని అన్నారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైన వెంటనే ఏమాత్రం ఆలస్యం చేయకుండా 1930 నంబర్‌కు కాల్ చేయాలి లేదా ఙఙఙ.ఎఎవతీఎతీఅఎవ.స్త్రశీఙ.అఅ లో ఫిర్యాదు చేయాలని కోరారు.

# నియోజకవర్గ ఏర్పాటు కోసం ఉద్యమాలకు సిద్ధం



**గూడూరు,ఏప్రిల్01(జనంసాక్షి):**గూడూరు నియోజకవర్గం ఏర్పాటు కోసం అన్ని రాజకీయ పార్టీలు ఉద్యమాలకు శ్రీకారం చుట్టేందుకు సిద్ధంగా ఉండాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు.బుధవారం గూడూరు మండల కేంద్రంలో నియోజకవర్గం ఏర్పాటుకై అన్నీ రాజకీయ పార్టీలతో, కుల సంఘాలతో సమావేశం జరిగినది.ఈసందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఢిల్లీలో జరుగుతున్న ప్రస్తుత పార్లమెంటు సమావేశంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న అసెంబ్లీ,పార్లమెంట్,డీ లిమిటేషన్(నియోజకవర్గాల పునర్విభజన)బిల్లును స్వాగతిస్తున్నామని, గూడూరు మండలం 1909 నుండి పాత తాలూకా మరియు సమితని,గతంలో గూడూరు కేంద్రంగా పరిపాలన అందించినటువంటి ప్రాంతంగా అన్నీ అవకాశాలు ఉన్నాయని,గూడూరుకు అన్నీ రకాల అర్హతలు ఉన్న కారణంగా ప్రత్యేక నియోజకవర్గం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష, నియోజకవర్గ ఏర్పాటు ఎజెండాగా,రానున్న రోజుల్లో ఎమ్మార్వో, ఆర్డిఓ,కలెక్టర్, ఎంపీ,ఎమ్మెల్యే,రాష్ట్ర ముఖ్యమంత్రి,గవర్నర్, మరియు ఢిల్లీ పెద్దల వరకు.... మన సమస్యను తీసుకువెళ్లి,నియోజకవర్గ ఏర్పాటు కోసం ఎంత పెద్ద ఉద్యమానికైనా సిద్ధంగా ఉన్నామని అన్నారు.గూడూరు కేంద్రంగా నియోజకవర్గాన్ని ఏర్పాటు చేయాలని సంతకాల సేకరణతో పాటు గ్రామపంచాయతీలో తీర్మానాలు కూడా ప్రవేశపెట్టాలని అన్నారు. బుధవారం జరిగిన అఖిలపక్ష సమావేశా అనంతరం గూడూరు మండల తహసిల్దార్ కు నియోజకవర్గ ఏర్పాటు కోసమై వినతిపత్రం అందజేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ మేరెడ్డి సురేందర్, రణధీర్,బీరం శ్రీపాల్ రెడ్డి,నూకల సురేందర్, బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, కత్తి స్వామి,మాజీ జడ్పీటీసీలు మహమ్మద్ ఖాసిం,సుచిత్ర,సమ్మక్క,వాంకుడోత్ కొమ్మాలు నాయక్,నునావత్ రమేష్ నాయక్,గోపన్న,నూకల ఉపేందర్,వీరస్వామి,రాసమల్ల వెంకరేశ్వర్లు, మోతిలాల్,పింగిలి శ్రీనివాస్, మహిపాల్,కప్పల అనిల్,చంటి స్వామి,కంకటి ఉపలయ్య,జలగం సంపత్ రావు,బ్రహ్మ చారి,సైదులు,భరత్,గుర్రపు ఏకాంబరం,ప్రస్తుత,మాజీ సర్పంచ్ లు, ప్రజాతినిధులు,కాంగ్రెస్ , టిఆర్ఎస్,బిజెపి,ఎంసిపిఐ (యు),సిపిఐ( ఎంఎల్) న్యూడెమోక్రసీ,సిపిఎం, నాయకులు,పాల్గొన్నారు.

# పుష్కరాల ఏర్పాటు పనుల్లో వేగం పెంచాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**మే 21 నుండి జూన్ 1వరకు కాళేశ్వరంలో జరుగనున్న సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్ల పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో సరస్వతి అంత్య పుష్కరాల పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పుష్కరాల సమయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా ఘాట్ల అభివృద్ధి, రహదారుల మరమ్మతులు, తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. రెవెన్యూ, దేవాదాయ, ఇరిగేషన్, పంచాయతీరాజ్, విద్యుత్, మిషన్ భగీరథ తదితర శాఖల అధికారులు కేటాయించిన పనులను సమన్వయంతో నిర్వహించి, నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పుష్కరాల సందర్భంగా భక్తుల రాకపోకలను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నిర్వహణ, భద్రతా చర్యలు, వైద్య సదుపాయాలు కూడా సమర్థవంతంగా ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్, పీఆర్, విద్యుత్, మిషన్ భగీరథ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సర్పంచ్లను సత్కరించిన గూడూరు సిఐ వినయ్ కుమార్



**గంగారం ఏప్రిల్ 01 (జనం సాక్షి)** మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శబరిష్, ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో 100% హెల్మెట్లు ధరించే విధంగా, గ్రామంలోని ప్రధాన కూడళ్లలో సీసీటీవీ కెమెరాలు మరియు గాంజారహిత గ్రామాలుగా రూపుదిద్దుకొనేందుకు చేపట్టిన కార్యక్రమంలో మొదటి విడతగ, గంగారం మండలంలోని మడగూడ మరియు బావురుగొండ గ్రామాలలో వాహనదారులు 100% హెల్మెట్లు ధరించే విధంగా, సీసీ కెమెరాలు ఏర్పాటు మరియు గాంజారహిత గ్రామంగా ఏర్పాటు చేస్తూ గ్రామపంచాయతీ తీర్మానం చేసి, దానిని ఆచరించి, విజయవంతంగా పూర్తి చేసినందుకు గూడూరు సిఐ వినయ్ కుమార్ ఆధ్వర్యంలో ఈరోజు ఇరువురు సర్పంచులను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఇరువురు సర్పంచులు చేసిన కృషి అభినందనీయమైనదని దేశాభివృద్ధికి గ్రామాలే పట్టు కొమ్మలని, గ్రామ ప్రజల రక్షణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు, హెల్మెట్లు ధరించడం మరియు యువత పెడదారి పట్టకుండా ఉండేందుకు గాంజారహితంగా చేయడానికి పోలీసులు చేస్తున్న ప్రయత్నానికి ప్రజల నుండి లభిస్తున్న మద్దతు అభినందనీయమైనది అన్నారు. ఇదే ఒరవడిని మిగతా అన్ని గ్రామాల సర్పంచులు వారి వారి గ్రామాలలో అమలయ్యేలా మరియు ప్రజలందరూ ఆచరించేలా చేసి మా యొక్క ప్రయత్నాన్ని విజయవంతం చేసి మన జిల్లా ఎస్పీ ఒక గొప్ప సంకల్పంతో మీ క్షేమమే ధ్యేయంగా చేస్తున్న ఈ ప్రయత్నానికి గూడూరు, కొత్తగూడ మరియు గంగారం మండలాల ప్రజలు సహకరించవలసిందిగా కోరనైనది. ఈ యొక్క కార్యక్రమంలో గూడూరు ఎస్సై గిరిధర్ రెడ్డి, కొత్తగూడ ఎస్ఐ రాజ్ కుమార్ మరియు గంగారం ఎస్సై రవికుమార్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నరేందర్ రెడ్డి కుటుంబ సభ్యులకు పరామర్శించిన సింగపురం ఇమ్మానియేల్ రాజ్



**స్టేషన్ ఘన్పూర్, ఏప్రిల్ 01 ( జనం సాక్షి)**స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ సీనియర్ నాయ కులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి హైదరాబాద్లోని అస్టర్ ప్రైమ్ హాస్పిటల్లో అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఇటీవల మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న స్టేషన్ ఘనపూర్ నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సింగపురం ఇందిర కుమారుడు యువ నాయకులు సింగపురం ఇమ్మాని యేల్ రాజ్ స్టేషన్ ఘనపూర్ లోని వారి నివాసానికి వెళ్లి నరేందర్ రెడ్డి చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు.ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నరేందర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి మౌనిక, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు, సింగపురం నాగయ్య, నియోజక వర్గ సీనియర్ నాయకురాలు నారగోని పద్మ, జిల్లా బీసీ సెల్ నాయకులు తాటికొండ సంపత్ కుమార్ ,చింత ఎల్లయ్య,మాజీ ఉప సర్పంచ్ వెంకటయ్య ,కలకొల్లు బాలరాజు చిల్పురు మండ ల యూత్ వైస్ ప్రెసిడెంట్ చాగంటి మణి , నాయ కులు బట్టమేకల శివరాజ్ , కర్రెల్లి రాజ్ కుమార్ , వెంకటేశ్వర్లపల్లి ఉపసర్పంచ్ రజినీకర్రెడ్డి, జాఫ ర్ఖడ్ సీనియర్ నాయకులు దేవిడ్ బాబు గారు, నారగోని సరిత గారు తదితరులు పాల్గొన్నారు.

# అనాధ పిల్లలకు ఆర్థిక సాయం 5000 రూపాయలు దుస్తులు అందజేసిన పెండెం రాజమల్లు

**టేకుమట్ల ఏప్రిల్ 01 జనంసాక్షి** వెలిశాల గ్రామ నివాసి .పెండెం రాయమల్లు ఇటీవాలే అనారోగ్యంతో మృతి చెందిన బోయిని ఝాన్సీ అంగన్వాడి టీచర్ కూతుర్లను పరామర్శించి వారి ఇద్దరు ఆడపిల్లకు కొత్త బట్టలు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి తన మానవత ధ్రువత్వాన్ని చాటుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఇలాంటి తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు వృద్ధాశ్రమంలో పడి ఉన్న తల్లిదండ్రులు సరిగ్గా చూసుకోలేని వారి బాధ చూసి చలించి వేలిశాల గ్రామంలో అనాధాశ్రమం ఏర్పాటు చేస్తున్నారని ఆయన తెలిపారు తల్లిదండ్రులు కోల్పోయిన వారు అనాధ వృద్ధులు మానసిక వ్యాధిగ్రస్తులు నాకు ఫోన్ ద్వారా గాని నేరుగా సమాచారం అందిస్తే నాకు తోచిన విధంగా సహాయం చేసి వారికి అనాధాశ్రమంలో చోటు చోటు కల్పించడం జరుగుతుందని తెలియజేశారు మండలంలో ఎలాంటి అనాధలు ఉన్న నాకు సమాచారం ఇస్తే వారికి తోచిన సాయం చేసి అనాధాశ్రమంలో చోటు కల్పిస్తానని పెండెం రాజమల్లు తెలిపారు ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ బొడ్డు తిరుపతి ఉపసర్పంచ్ అఫ్జల్ 5వ వార్డ్ సభ్యులు బోయిని శ్రీజ రజినికుమార్ 4వ వార్డ్ సభ్యులు పోతుగంటి శారద సంపత్ 2వ వార్డ్ సభ్యులు గంధం కిష్టయ్య గ్రామ యవజన నాయకులు కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు

# ఆ పంచాయతీలో విధులు నిర్వహించలేం

## ఎంపీడీవోకు పంచాయతీ కార్యదర్శుల వినతి

**రేగొండ, ఏప్రిల్ 01( జనం సాక్షి):**మండలం పంచాయతీ కార్యదర్శులు అందరూ కలిసి నారాయణపూర్ గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి విధులు నిర్వహించలేమని బుధవారం ఎంపిడిఓ వెంకటేశ్వర్ రావు కు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రంలో నారాయణపూర్ గ్రామ పాలకవర్గం సర్పంచ్, వార్డ్ మెంబర్లు,గ్రామ పంచాయతీ సిబ్బంది మధ్య విబేధాలు కారణంగా పంచాయతీ కార్యదర్శి గా గ్రామ పంచాయతీ విధులు నిర్వహించుటకు ఆటంకం కలిగిస్తూ మానసిక ఒత్తిడికి గురిచేస్తూ దుర్భశ లాడటామ్ జరుగుతుందనీ పత్రంలో తెలియజేశారు.గతంలో కూడా ఇదే విధంగా ఇక్కడ పనిచేసిన పంచాయతీ కార్యదర్శులు విధి నిర్వహణలో అటం కలిగిస్తూ అమార్యాదగా మాట్లాడుతూ మానసికంగా వేధిస్తున్నందున మండలంలోని ఏ ఒక్క పంచాయతీ కార్యదర్శి నారాయణపూర్ పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహించబోమని పంచాయతీ కార్యదర్శుల సంఘం తరపున ఎంపీడీవో కి విన్నవించుకున్నారు.ఇట్టి కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పోషాల కుమార్ స్వామి, జీవిత , తులజ రాణి , రాజకుమార్, రమేష్,మండల కార్యదర్శులు అందరూ పాల్గొన్నారు.



# ప్రజా మద్దతుతోనే ప్రజా ఉద్యమాలు




**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 01(జనంసాక్షి)** ప్రజల మద్దతుతోనే రాష్ట్రంలో సిపిఐ పార్టీ ప్రజా ఉద్యమాలు చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కలవేన శంకర్, జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని స్థానిక రాజీవ్ చౌక్ లో నాయకులతో కలిసి బుధవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్య ప్రజానీకం, కార్మిక, కార్మికేతర, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయడంతో పాటు హక్కుల సాధనలో ప్రభుత్వాలతో పోరాటాలు చేస్తున్నామని గుర్తుచేశారు. వర్తక వాణిజ్య వ్యాపారులు, ప్రజా సంఘాలు, సమస్త ప్రజానీకం తమ పార్టీకి ఆర్థిక సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అక్బర్ అలీ, ఇప్పకాయల లింగయ్య, వనం సత్యనారాయణ, వెంకటస్వామి, మామిడి గోపి తదితరులు పాల్గొన్నారు.

# పంచ క్రోశ పంచకోష రాకేష్ త్తరవాహి గోదావరి పుష్కర ఘాట్ ల పరిశీలన ఏసీపీ వెంకటేశ్వర్లు



**చెన్నూర్ ఏప్రిల్ 01 (జనం సాక్షి )** చెన్నూర్ పట్టణంలోని గోదావరి పుష్కర ఘాట్ లను ఇవ్వాళ మున్సిపల్, ఎండోమెంట్ అధికారులతో కలసి పరిశీలించారు. జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు.వచ్చే సంవత్సరం జరిగే గోదావరి పుష్కరాల ఏర్పాట్లు పార్కింగ్,స్నాన ఘట్టాలు తదితర అంశాలపై ఆయన అధికారులతో సమీక్ష చేశారు.మంత్రి వివేక్ వెంకటస్వామి ఆదేశానుసారం ఇక్కడ జరుగబోయే ఏర్పాట్ల పరిశీలను వచ్చామని,రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిది పుష్కర ఘాట్ లకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారని,అందులో ఒకటి చెన్నూర్ పట్టణ సమీపంలోని పంచక్రోశ ఉత్తర వాహిని గోదావరి పుష్కర ఘాట్ అని ఆయన తెలిపారు.ఈ పుష్కరాలకు రోజుకు సుమారు లక్ష పై చిలుకు భక్తులు పుణ్య స్నానమాచరించి ప్రత్యేక పూజలు చేస్తారని ఆయన అంచనా వేశారు.వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసే దిశగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులకు. సూచించారు.వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అనువుగా వుండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు.ప్రశాంత వాతావరణంలో ఈ పుష్కరాలు జరుపుకోవాలని ఆయన భక్తులకు తెలిపారు

# ఖానాపూర్ మున్సిపల్ చైర్మెన్ ఎన్నికకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి



**నిర్మల్ రురల్,ఏప్రిల్01,(జనంసాక్షి)** ఈనెల నాలుగవ తేదీన (శనివారం) ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన, ఖానాపూర్ మున్సిపల్ కార్యాలయంలో, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక జరగనున్న నేపథ్యంలో ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికైన కౌన్సిలర్లకు పార్టీల వారిగా సీటింగ్ ఏర్పాటు చేసి, త్రాగునీరు అందించాలని పేర్కొన్నారు. తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని వివరించారు. మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టి, తొలిసారి ఖానాపూర్ మున్సిపల్ కార్యాలయానికి వచ్చినందున అదనపు కలెక్టర్ ను, మున్సిపల్ కమిషనర్, తదితర అధికారులు శాలువాతో సన్మానించారు. ఈ సమావేశంలో సీపీవో జీవరత్నం, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, తహసిల్దార్ సుజాత, ఎంపీడీవో రమాకాంత్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి



**మొగుళ్లపల్లి ఏప్రిల్ 1 జనం సాక్షి** ఆరోగ్యవంతమైన తెలంగాణే లక్ష్యంగా అంగన్వాడీ కేంద్రాలు అద్భుతంగా పనిచేస్తున్నాయని మొగుళ్ళపల్లి, పిడిసిల్ల గ్రామాల సర్పంచులు చాట్ల విజయ, నైనకంటి మమతలు అన్నారు. బుధవారం మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని 5వ అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిత, పిడిసిల్ల అంగన్వాఢీ కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మాధవిల నేతృత్వంలో ఆరోగ్య కమిటీ మీటింగ్ లను నిర్వహించడం జరిగింది. ఆయా గ్రామాలలో జరిగిన ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా సర్పంచులు చాట్ల విజయ, నైనకంటి మమతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామ ఆరోగ్య మరియు పోషణ దివాస్ మరియు కిశోర బాలికలకు చిక్కి డిస్ట్రిబ్యూషన్ తో పాటు ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలకి టి హెచ్ ఆర్ ( బాలామృతం ) డిస్ట్రిబ్యూషన్ అండ్ హ్యాండ్ వాష్ ప్రోగ్రాం నిర్వహించి..పలు ఆరోగ్య సూత్రాలను వివరించారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే సేవలు, ఆహార పదార్థాల పంపిణీ, అనుబంధ పోషకాహారం, పిల్లల పెరుగుదల పర్యవేక్షణ, ఆరోగ్య సేవలు, గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇమ్యూనైజేషన్, పూర్వ ప్రాథమిక విద్యా విషయాల గురించి, స్థానికంగా దొరికే ఆకుకూరలు, కూరగాయలు పండ్లతో పాటు చిరుధాన్యాలు ఆహారంలో భాగంగా చేర్చుకోవాలని వారు వివరించారు. అనంతరం మొగుళ్ళపల్లి అంగన్వాడీలో ఆరు నెలల అబ్బాయికి అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించి, మూడు సంవత్సరాల పాపకి అక్షరాభ్యాసం చేయించి సర్పంచ్ చాట్ల విజయ వారిని ఆశీర్వదించారు. అదేవిధంగా పిడిసిల్ల గ్రామంలో ఆరోగ్య లక్ష్మి కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీల సేవలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచులు సూచించారు. పిడిసిల్ల అంగన్వాఢీ కమిటీకి చైర్మన్ గా సర్పంచ్ నైనకంటి మమత ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లల తల్లులు, మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లల తల్లులు, కిశోర బాలికలు అంగన్వాడీ టీచర్స్ రజిత, వెన్నెల, పిడిసిల్ల గ్రామ ఉపసర్పంచ్ మాదం చైతన్య, అంగన్వాడీ టీచర్స్ స్వరూప, శ్రీమతి, శ్యామల, కార్యదర్శి మాలతి, ఏఎన్ఎం సునీత, ఆశా వర్కర్ స్వరూప, ఆయాలు కవిత, దమయంతి మరియు తల్లులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిరసన



**కాసిపేట ఏప్రిల్ 1 ( జనం సాక్షి )**కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం మందమర్రి ఏరియాలోని కాసిపేట రెండవ గని పై నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జేఏసీ నాయకులు మాట్లాడుతూ కార్మిక వర్గం రక్తం, చెమటతో సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెడుతున్నారని అన్నారు. ఈ నాలుగు లేబర్ కోడ్స్ అనేవి కార్మికులపై దాడి చేయడానికి రూపొందించిన కార్మిక వ్యతిరేక చట్టాలు అని తీవ్రంగా విమర్శించారు.హైర్ అండ్ ఫైర్ విధానం పేరుతో ఉద్యోగ భద్రతను నాశనం చేయడం, పని గంటలు పెంచడం, యూనియన్ హక్కులను కట్టడి చేయడం -- ఇవన్నీ కార్మికులను బానిసలుగా మార్చే కుట్రలో భాగమే” అని మండిపడ్డారు.“సింగరేణి వంటి సంస్థల్లో ఈ కోడ్స్ అమలు చేస్తే, కార్మికుల జీవితం అంధకారంలోకి నెట్టబడుతుందని, ఇది కేవలం చట్టాల మార్పు కాదు అని కార్మిక వర్గంపై యుద్ధం అని గట్టిగా హెచ్చరించారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, లేకపోతే దేశవ్యాప్తంగా కార్మిక ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని స్పష్టం చేశారు.హక్కుల కోసం పోరాడటమే మా మార్గం పోరాటమే మా ఆయుధం అని కార్మికులు నినాదాలతో ఐక్యంగా నినాదాలు చేశారు.కార్మికులు, యూనియన్ నాయకులు పాల్గొని కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాసిపేట 2వ గని ఏఐటీయూసీ, పిట్ సెక్రటరీ గొల్ల శ్రీనివాస్, సీఐటీయూ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ అల్లి రాజేందర్, టీబీజీకేఎస్,పిట్ సెక్రెటరీ కారుకూరి తిరుపతి మరియు జేఏసీ కార్మిక సంఘం ముఖ్య నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

# అభివృద్ధితో కాజీపేట రూపురేఖలు మారుస్తాం ఎమ్మెల్యే నాయిని



**హనుమకొండ ప్రతినిధి ఏప్రిల్ 1 (జనం సాక్షి)** :వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని కాజీపేట ప్రాంతాన్ని అభివృద్ధిలో ముందంజలో నిలపాలని సంకల్పంతో ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. గత పాలనలో కాజీపేట తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి కొత్త దిశగా సాగుతోందని ఎమ్మెల్యే నాయిని స్పష్టం చేశారు.99 రోజుల ప్రణాళిక ప్రగతి పాలనలో భాగంగా, 63వ డివిజన్ జూబ్లీ మార్కెట్ రోడ్డులో రూ.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , నగర మేయర్ గుండు సుధారాణి ముఖ్య అతిథులుగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గతంలో రాజకీయ ప్రయోజనాల కోసం శిలాఫలకాలు మాత్రమే ఏర్పాటు చేసి పనులు వదిలేసిన ఉదాహరణలు ఉన్నాయని విమర్శించారు. అయితే ప్రస్తుతం అలాంటి పరిస్థితులకు ముగింపు పలికి, శంకుస్థాపన చేసిన పనులను వేగంగా పూర్తి చేసే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. అభివృద్ధి పనులకు భారీగా నిధులు కేటాయిస్తూ, కాజీపేట రూపురేఖలను పూర్తిగా మార్చే దిశగా ముందుకు సాగుతున్నామని కొనియాడారు పశ్చిమ నియోజకవర్గానికి 3500 ఇళ్లను కేటాయించగా, ప్రస్తుతం ప్రతి డివిజన్‌లో ఇళ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ వారి అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమం మరియు అభివృద్ధి పథకాలు ప్రతి గ్రామ సభల్లో వివరించాలి

## జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ భాస్కర్



**అసిఫాబాద్, ఏప్రిల్ 1(జనంసాక్షి)**జిల్లాలో జరుగుతున్న 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈరోజు జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ భాస్కర్ ఆధ్వర్యంలో సంక్షేమ అధికారి కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ భాస్కర్ మాట్లాడుతూ, మహిళా సంక్షేమం మరియు అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న పథకాలను ప్రతి గ్రామ సభలో ప్రజలకు వివరించాలని సీడీపీఓలకు సూచించారు. అనంతరం డిసిపిఓ మహేష్ మాట్లాడుతూ, జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనలో బాల్య వివాహ నిషేధ చట్టం-2006 ప్రకారం సీడీపీఓలు, సూపర్వైజర్ల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. వారు చట్టపరంగా బాల్య వివాహ నిరోధక అధికారులుగా ఉన్నందున బాల్య వివాహాలను అరికట్టడంలో తమ బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న బాల్య వివాహ రహిత భారత్ సాధన కోసం అంకితభావంతో పని చేయాలని తెలిపారు. అలాగే గ్రామ స్థాయిలో బాలల సంరక్షణ కమిటీలను బలోపేతం చేసి, చైల్డ్ ప్రొటెక్షన్ వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని, బాలల భద్రతకు కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ శారద మాట్లాడుతూ, పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నివారణకు సంబంధించిన ూూఎ చట్టం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓలు, సూపర్వైజర్లు, బాల రక్ష భవన్ సిబ్బంది మరియు మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామని అభివృద్ధి చేయడం సర్పంచుల పాత్ర కీలకం

## మండల పరిషత్ కార్యాల యంలో సర్పంచుల తో ప్రత్యేక సమావేశం.




**మహదేవపూర్: ఏప్రిల్ 1 (జనం సాక్షి )** మండల ప్రజా పరిషత్ కార్యాలయం మహదేవపూర్ లో ఎంపీడీవో రవీంద్రనాథ్ అధ్యక్షతన మండలంలోని సర్పంచులతో ప్రత్యేక అధికారులతో సమావేశము నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి కిరణ్. ఎంపీడీవో రవీంద్రనాథ్. మాట్లాడుతూ. గ్రామ అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని అన్నారు. 99 రోజుల ప్రణాళికలు భాగంగా ఏప్రిల్ 2న అన్ని గ్రామ పంచాయితీల్లో గ్రామసభలు నిర్వహించాలని గ్రామసభల ద్వారా ప్రజల అభిప్రాయాలను నేరుగా తెలుసుకునే అవకాశం ఉంటుందని పాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం గ్రామ సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారాలు కనుగొనడం ప్రభుత్వ పథకాలు అమలు సమీక్షించడం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక యొక్క లక్ష్యం అని అన్నారు. అలాగే గ్రామ సభల్లో ప్రజాప్రతినిధులు అధికారులు మహిళా సంఘాలు, రైతులు యువత స్వయం సహాయక సంఘాలు సభ్యులు లబ్ధిదారులు తప్పనిసరిగా పాల్గొనేలా ముందస్తు గ్రామంలో టామ్ టామ్ చేయించి గ్రామ సభ నిర్వహించాలని సూచించారు గ్రామ సభల్లో త్రాగునీరు మహిళలు వృద్ధులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని కూడా సూచించారు. గ్రామ సభ యొక్క ఎజెండాను ప్రజలకు ముందుస్తుగా సమాచారం అందించాలని గ్రామసభల్లో సమగ్ర చర్చ జరగాలని తెలియపరిచారు. అదేవిధంగా ప్రభుత్వము నుండి ప్రజలకు అందించే రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు మహాలక్ష్మి గృహజ్యోతి పింఛన్లు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ మహిళా శక్తి వంటి పథకాలపై ప్రత్యేకంగా చర్చించాలని 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల అయినందున గ్రామసభల ద్వారా త్రాగునీరు పారిశుద్ధ్యం వంటి పనులను చేపట్టుటకు గ్రామ సభల ద్వారా చర్చించి పనులు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులకు సర్పంచ్లకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కిరణ్. ఎంపీడీవో రవీంద్రనాథ్ .వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు . గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి యుగా స్కీం ప్రారంభించిన విద్యుత్ శాఖ



**(జనం సాక్షి) ఏప్రిల్. 01.04.26-గోవిందరావుపేట** మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో బుధవారం ప్రధానమంత్రి యుగా స్కీం క్రింద ఉచిత మీటరు మరియు స్విచ్ బోర్డు ఫిట్ చేయడం జరిగింది. ఈ స్కీం ద్వారా దరఖాస్తు చేసుకున్న వారందరికీ మీటర్లు బిగించడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల గ్రామ కరెంటు సిబ్బంది ఏఈ. దేవ్ సింగ్ . లైన్ ఇన్స్పెక్టర్ సమ్మిరెడ్డి.లైన్మెన్ వేణు. సిబ్బంది. రంజిత్. నవీన్. అంగన్వాడి టీచర్ మద్దినేని జయలక్ష్మి . గ్రామ సర్పంచ్ లావుడియా జోగానాయక్. ఉప సర్పంచ్ పెండెం శ్రీకాంత్. గ్రామ కార్యదర్శి రబ్బాని పాషా. అలాగే గ్రామపంచాయతీ సిబ్బంది డోంగరిఅశోక్ . గ్రామ పెద్దలు జెట్టి సోమయ్య. జి కృష్ణ కిషోర్. తుంగపాటి మధు. అజ్మీర హరి లావుడియా కిషన్. అజ్మీర నారాయణ. కొమ్మవరపు సత్యనారాయణ. కొమ్మవరపు బాబి. తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ గుడి ద్వితీయ వార్షికోత్సవం



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 01 ( జనం సాక్షి)** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 40 డివిజన్ నానమీయతోట ఉర్సుగుట్ట ముందుగల శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దేవస్థానం ద్వితీయ వార్షికోత్సవం బుధవారం నిర్వహించారు. సందర్భంగా కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం యుగంధర్ ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారి ఆశీస్సులు కోరడం జరిగింది. ప్రధాన పూజారి కనుకుంట్ల భరత్ కార్యవర్గ సభ్యులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు వాసూరి.శ్రీనివాస్, బెజ్జంకి.కిషన్, కల్లపల్లి యాదగిరి, ప్రశాంత్ సతీష్ మహిళా భక్తులు, పాల్గొన్నారు. కార్యక్రమంలో గడ్డం యుగంధర్ మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు మరియు దేవాలయం కట్టింది మొదలు ఇప్పటివరకు సహాయ సహకారాలు ఇలాగే అందిస్తానని అందరికీఉర్సు కరీమాబాద్ డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది.

# చౌటుపర్తి పాఠశాలలో ఘనంగా 'స్వయం పరిపాలన దినోత్సవం



**నడి కూడ ఏప్రిల్ 1 (జనం సాక్షి) :** నడికుడ మండలం చౌటుపర్తి ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులచే 'స్వయం పరిపాలన దినోత్సవం అత్యంత ఘనంగా, నిర్వహించబడింది. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించి, పాఠశాల నిర్వహణను మరియు బోధనా కార్యక్రమాలను ఎంతో ఉత్సాహంగా, సమర్ధవంతంగా చేపట్టారు. విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, బాధ్యత పట్ల అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడింది. విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభ అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోడెం రాజేందర్ బాబు మాట్లాడుతూ.. "మన పాఠశాలలో జరిగిన ఈ స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఉపాధ్యాయ బృందం ఎంతో సమన్వయంతో, సమిష్టి కృషితో విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు మరియు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

# పట్టణ సమస్యల పరిష్కారానికి కృషి

## మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి



**నిర్మల్ రూరల్, ఏప్రిల్వ01(జనంసాక్షి).** పట్టణంలో ఉన్న సమస్యలను పరిష్కరి ంచేందుకు కృషి చేస్తానని మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి అన్నారు.. బుధవారం పట్టణంలోని 10 వార్డ్ గొల్లపేట్లో పర్యటించారు.. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించారు. కాలనీ యువకులు వైస్ చైర్మన్ గారికి స్వాగతం పలికి శాలువతో సత్కరించారు, ఈ సందర్భంగా కాలనీలోని మురికి కాలువలను, సిసి రోడ్లను పరిశీలించారు. వీటి మరమ్మతులకు కృషి చేసి కాలనీ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు .ప్రభుత్వం ప్రజలకు 3 నెలల రేషన్ బియ్యం పంపిణి ఒకేసారి పంపిణి చేయాలనే నిర్ణయంతో గొల్లపేట రేషన్ శాపులో బియ్యం పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ వెంట మాజీ కౌన్సిలర్ ఎలుగు సుధాకర్, కొండ శ్రీధర్,కుంటొల్ల వెంకట స్వామి , కుంట శ్రీను, బొమ్మెత ప్రవీణ్, సిద్ధ విజయ్,దేవిదాస్,రాజేందర్ కాలనీ వాసులు, యువకులు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా ఉంటాం

## కొన్నే సర్పంచ్ కోడూరు స్వర్ణలత శివకుమార్ గౌడ్



**బచ్చన్నపేట ఏప్రిల్ 1 ( జనం సాక్షి ):** బచ్చన్నపేట మండలంలోని కొన్నే గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కుందారపు అనసూయ ఇంటికి వెళ్లి వారి కుమారుడైన కుందారపు సునీత గోపాల్ ను పరామర్శించి వారి తల్లి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ దశదినకర్మకుగాను 100 కిలోల బియ్యాన్ని అందించిన సర్పంచ్ కోడూరు స్వర్ణలత శివకుమార్ గౌడ్. అనంతరం వారు మాట్లాడుతూ పాలకవర్గం మాలో ఒకరిగా ఉన్న కుందార సునీత గోపాల్ తల్లి చనిపోవడం మాకు ఎంతో బాధాకరంగా ఉందని అన్నారు. వారికి అండగా మేము ఎల్లప్పుడూ ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాకర్. సందీప్. నరేష్.ప్రదీప్. శ్రీనివాస్. మధుసూదన్ రెడ్డి. రేణుక.ప్రశాంత్.కమల తదితరులు ఉన్నారు

# మాలేగాం లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**కుబీర్,ఏప్రిల్01,(జనంసాక్షి):** నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని మాలేగాం గ్రామానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులకు ముఖ్య మంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) నుండి మంజూరైన చెక్కులను ముధోల్ మాజీ ఎమ్మెల్యే గడ్డిగారి విఠల్ రెడ్డి బుధవారం అందజేశారు. అనారోగ్య కారణాలతో చికిత్స పొందిన శ్రీలేఖకు రూ. 15,000, రన్యారావుకు రూ. 60,000, మరియు ప్రమీలకు రూ. 22,500 విలువ గల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావులకు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.**

**చిట్యాల, ఏప్రిల్ 01(జనం సాక్షి) :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ మేరకు బుధవారం చిట్యాల మండల కేంద్రంలో పిఎసిఎస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే మొక్కజొన్న ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా జాగ్రత్త పడాలని రైతులకు సూచించారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. రైతులు పండించిన మొక్కజొన్న ధాన్యము మద్దతు ధర రూ 2400, ధాన్యం కొనుగోలు వేగంగా, సమర్థంగా జరగాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించి,కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, ఎమ్మార్వో షేక్ ఇమామ్ బాబా, ఎంపీడీవో జయశ్రీ, ఎంపీ ఓ రామకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, చిట్యాల సర్పంచ్ తౌటం లక్ష్మి అంతయ్య ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, జిల్లా నాయకులు దొడ్డి కిష్టయ్య, బుర్ర శ్రీనివాస్ ,మూల శంకర్ గౌడ్, గడ్డం కొమురయ్య, యూత్ మండల అధ్యక్షులు అల్లకొండ కుమార్, టౌన్ అధ్యక్షులు గంగాధర్ రవీందర్, కొక్కుల సదానందం, ఆకుల రవీందర్,మాజీ ఎంపీటీసీలు కట్కూరి పద్మ నరేందర్, దెబ్బేట అనిల్ కుమార్ , మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ సర్వ శరత్ కుమార్ ,వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



# పనిమనిషే దొంగ

అపహరించారని, బాధితులకు వెంటనే అనుమానం రాకపోవడంతో ఘటన ఆలస్యంగా బయటపడింది అని తెలిపారు. ఈనెల 26న మరో శుభకార్యానికి వెళ్లే సందర్భంలో నగలు కనిపించకపోవడంతో, బాధితులు 27న ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు అని తెలిపారు. ఫిర్యాదు అనంతరం పోలీసులు సాంకేతిక ఆధారాలు, స్థానిక సమాచారం ఆధారంగా సమగ్ర విచారణ చేపట్టి, నిందితులను గుర్తించడం జరిగిందని తెలిపారు. తల్లి అత్యాశతో కూతురితో కలిసి దొంగతనానికి పాల్పడిందని తెలిపారు. దొంగిలించిన సొత్తును విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో బుధవారం ఇచ్చోడ పట్టణంలో వారిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని తెలిపారు. వారి వద్ద నుంచి దొంగలించిన మొత్తం సొత్తును పది తులాల బంగారం, పది తులాల వెండి మొత్తం సొత్తును తిరిగి స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఇంటి నమ్మకాన్ని దుర్వినియోగం చేసి, అత్యాశతో ఈ దొంగతనానికి పాల్పడినట్లు తెలిపారు. ఈ కేసును వేగంగా చేధించిన ఇచ్చోడ ఎస్‌హెచ్ఓ బండారి రాజు, ఎస్ఐ రమేష్, సిబ్బంది రుక్మారెడ్డిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## ఏడవ వార్డులో వేసవిలో నీటి కొరత లేకుండా చేయించా

**7వార్డు కౌన్సిలర్ అన్నెపు సుమలత కుమార్**

**స్టేషన్ ఘన్పూర్ (జనంసాక్షి) :** మున్సిపాలిటీ పరిధిలోని చాగ ల్లు 7వార్డు లో వేసవిలో నీటి కొరత లేకుండా చేయడం జరిగిందని 7 వార్డు కౌన్సిలర్ అన్నెపు సుమలత కుమార్ అన్నారు. బుధవారం రోజు పద్మశాలి కాలనిలో వేసవికాలం దృష్టిలోపెట్టుకొని ప్రజలకు నీటి కొరతలేకుండా ముందగానే గ్రహించి మోటార్ దింపడం జరిగింది. దీనికి సహక రించి న మున్సిపల్ చైర్మన్ వినయ్ కుమార్,కి 7వార్డు ప్రజలందరి తరుపున ధన్యవాదములు తెలిపారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ డాక్టర్ కడియం కావ్య నాయకత్వంలో వార్డులను మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో పద్మశాలి కాలనీ వాసులు సుధాక ర్, అశోక్, శ్రీకాంత్, రాజేష్, వినయ్, మహాలక్ష్మి, అనిత,సత్తెమ్మ, లక్ష్మి, నర్సయ్య పాల్గొన్నారు. పరిధిలో ఉన్న రెండు ప్రధాన సమస్యలపై ఈరోజు స్టేషన్ఘన్పూర్ మున్సిపాలిటీ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్ ని కలవడం జరిగిందని, మొదటి సమస్య, చింత ఎల్లయ్య నంబర్, ఇంటి నుంచి ఫేతోం చర్చి వరకు ఉన్న నేషనల్ హైవే లైట్స్, ఇరువైపులా రావటం లేదు, ఈ సమస్యను వెంట నే పరిష్కరించి లైట్స్ వెలిగేలా చూడాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయ కులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## హనుమాన్ స్వాములకు మజ్జిగ, పండ్లు పంపిణీ

**లక్షెటిపేట (జనంసాక్షి) :** లక్షెటిపేట మున్సిపాలిటీలోని ఉష శ్రీ ఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో బుధవారం హనుమాన్ దీక్ష స్వాములకు అరటి పండ్లు, మజ్జిగ, కూల్ వాటర్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంకతి రమేష్, గంగాధర్, మల్లేష్, రమేష్, రాజు, కందుల ప్రవీణ్, తిరుపతి, మడిపల్లి స్వామి, తోటరాజయ్య, సందీప్, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**పలిమెల ఏప్రిల్ 1 (జనం సాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలంలోని పలు అభివృద్ధి పనులను బుధవారం రోజున జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి అధికారులతో కలిసి సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులను అదనపు కలెక్టర్ విజయలక్ష్మి మరియు అధికారులతో కలిసి తనిఖీలు నిర్వహణలో భాగంగా మండల కేంద్రం లో నిర్మాణంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పనుల పురోగతిని అడిగి తెలుసుకుని జూన్ రెండవ తేదీలోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించడం తో పాటు పలిమెల గ్రామపంచాయతీ నర్సరీ ని సందర్శించి గ్రామస్థాయి అధికారులకు పలు సూచనలు ఇవ్వడంతో పాటు పలిమెల పల్లె దావకాన సందర్శించి ప్రారంభోత్సవానికి 99 రోజుల ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించడంతో పాటు నీలం పెల్లి గ్రామపంచాయతీ లోని సబ్ సెంటర్ నిర్మాణం ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎం హెచ్వో మధుసూదన్, పంచాయతీరాజ్ ఈ ఈ వెంకటేశ్వర్లు, డి ఈ సాయిల్, మెడికల్ ఆఫీసర్ కళ్యాణి, రఘురాం, ఏపీఎం రాజాలింగు, కార్యదర్శి శ్రీధర్ మరియు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# గూడూరులో ఆకస్మిక తనిఖీలు

- విద్య,వైద్య ప్రమాణలపై సమీక్ష.
- అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో.



**గూడూరు, ఏప్రిల్ 01(జనంసాక్షి):** విద్య,వైద్యంలో ప్రమాణలను మెరుగు పరచాలని మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అధికారులకు సూచించారు. బుధవారం గూడూరు మండలంలో అయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్,చెంద్రుగూడెంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించి అధికారులుఅందిస్తున్న సేవలపై సమగ్రంగా పరిశీలించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో వైద్య సేవలపై సమీక్ష నిర్వహించిన ఆయన,వైద్యం కోసం వచ్చే ప్రతి రోగికి తక్షణ చికిత్స అందించాలని సూచించారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని,ప్రతి సబ్ సెంటర్ పరిధిలో ప్రజల హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయాలని ఆదేశించారు.

అలాగే ఇన్‌పేషెంట్, ఔట్‌పేషెంట్ రిజిస్టర్లు, మెడిసిన్ స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి, మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యా, పోషకాహార పరిస్థితులను పరిశీలించిన అదనపు కలెక్టర్,విద్యార్థులకు డైట్ మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని సూచించారు. విద్య, ఆరోగ్యం,పరిశుభ్రత,పోషకాహారం అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని,ఉత్తమ ఫలితాల సాధన కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులు లేకుండా విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణం కష్టం



**నెరడిగొండ, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :** సమాజంలో ఉపాధ్యాయులు లేకుండా విద్యార్థుల భవిష్యతు నిర్మాణం కష్టమని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. బుధవారం రోజున మండలంలోని కుంటాల ఆశ్రమ బాలికల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న జి అంబరావ్ ఈ సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఆర్ ఎస్ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్,బోథ్ కాంగ్రెస్ ఇంచార్జి ఆడే గజేందర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించిన అంబరావ్ పిల్లలని తమ సొంత బిడ్డలుగా చూశారని, పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఎల్లప్పుడూ తమ వద్దకు తీసుకొచ్చి అభివృద్ధిలో సైతం భాగస్వామ్యం అయ్యారని,పదవి విరమణ పొందిన కూడా విద్యార్థినిలకు దిశానిర్దేశం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏటీఓ అంబాజి రిటైర్డ్ ఎపిఓ రూపావత్ అమర్ సింగ్ రిటైర్డ్ డి ఈ ఈ రాథోడ్ భీంరావు మండల నాయకులు పాల్గొన్నారు.

## సింగపురం ఇమ్మానియేల్ రాజ్ పరామర్శ



**స్టేషన్ ఘన్పూర్, ఏప్రిల్ 01 ( జనం సాక్షి) :** స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ సీనియర్ నాయ కులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి హైదరాబాద్‌లోని అస్టర్ ప్రైమ్ హాస్పిటల్‌లో అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఇటీవల మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సింగపురం ఇందిర కుమారుడు యువ నాయకులు సింగపురం ఇమ్మాని యేల్ రాజ్ స్టేషన్ ఘనపూర్ లోని వారి నివాసానికి వెళ్లి నరేందర్ రెడ్డి చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నరేందర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి మౌనిక, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు, సింగపురం నాగయ్య, నియోజక వర్గ సీనియర్ నాయకురాలు నారగోని పద్మ, జిల్లా బీసీ సెల్ నాయకులు తాటికొండ సంపత్ కుమార్ ,చింత ఎల్లయ్య,మాజీ ఉప సర్పంచ్ వెంకటయ్య ,కలకొల్లు బాలరాజు చిల్పురు మండ ల యూత్ వైస్ ప్రెసిడెంట్ చాగంటి మణి , నాయ కులు బట్టమేకల శివరాజ్ , కర్రెల్లి రాజ్ కుమార్ , వెంకటేశ్వర్లుపల్లి ఉపసర్పంచ్ రజినీకర్రెడ్డి, జాఫ ర్ఖుడ్ సీనియర్ నాయకులు డేవిడ్ బాబు గారు, నారగోని సరిత పాల్గొన్నారు.,